





https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 69 | కర్నూలు | శుక్రవారం 17-04-2026


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## 8 మంది మృతి,13 మందికి తీవ్ర గాయాలు
## సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మంత్రాలయం , ఏప్రిల్ 16,(శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. కర్ణాటక రాష్ట్రం చిక్క్ మంగళూరు జిల్లా తరికిరీ తాలూక ఉదయ్ గ్రామానికి చెందిన 21మంది బొలెరో వాహనంలో ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వస్తుండగా , మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరు వైపు వెళుతున్న రెడిమిక్స్ ట్యాంకర్ ను బొలెరో వాహనం డ్రైవర్ నిద్రమత్తులో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో అక్కడికక్కడే 5 మంది మృతి చెందగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ముగ్గురు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు, ఎస్సై మల్లికార్జున, హటావుటన సంఘటన స్థలాన్ని చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.కుమార్ (60), దీపిక వీణ (35), సునిల్,(40) బెల్లి (3)పుట్టమ్మ, (60) మీనాక్షి (60),తాయమ్మ అలియాస్ యశోద (50) లోలాకి పోలీసులు గుర్తించారు. తనీగి ,నవీన్,జయమ్మ సంచన, అమృత,తంగి తేజస్విని సుమ ధన్యశ్రీ,దీపక్, దీక్షిత్,ప్రతాప్,భారతి,సునిల్, స్వల్ప గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు , చిన్నారి ఉన్నారు. మృతదేహాలను క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని






పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్:- మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏంవీఐ అధికారులు పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు , ఎస్ ఐ మల్లికార్జున నుఅడిగి తెలుసుకున్నారు..నిద్ర మత్తు కారణంగా నే ప్రమాదం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రమాదానికి గురైన వాహనం కు ఎలాంటి పర్మిట్ లేనట్టు గుర్తించడం జరిగింది.

## మంత్రాలయం ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన



న్యూఢిల్లీ,ఏప్రిల్16(శ్రీచక్ర) : కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక వాసులు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలికలు ఉన్నారు. వీరంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు వాసులని జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఘటనపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,ఏప్రిల్16(శ్రీచక్ర) మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు .మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్టాక్రి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు.

## స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు



అమరావతి, ఏప్రిల్ 16:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపుని చ్చారు. హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ గురువారం ప్రార ంభమైంది. వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరగనుందని, మొదటి దశలో ఇవాళ్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు.

## సంపాదకీయం

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు.

# 9 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాయలసీమకు ఏమీ చేశారో చెప్పాలి

**జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయాలీ**
**వైఎస్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి**









కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమంగురువారం జరిగింది. వైయస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఆదేశానుసారం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాలగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాయలసీమకు చంద్రబాబు ఏమీ చేశారో చెప్పాలి. గోరుకల్లు రిజర్వాయర్, ఎస్ఆర్బిసి గత ముఖ్యమంత్రి ప్రారంభిస్తే వాటిని నిర్మాణం చేయకుండా చంద్రబాబు నిర్లక్ష్యంగా చేశారు.వాటిని గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఎస్ఆర్బిసి, హంద్రీనీవా నీరు తీసుకుంటున్నామంటే కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కరే.ముచ్చుమర్రి నుండి నీటిని తీసుకునేందుకు వైఎస్ రాజశేఖరరెడ్డి చర్యలు తీసుకున్నారు. చంద్రబాబు హయాంలో ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి తెలంగాణా ప్రభుత్వం నీటిని తోడేస్తుంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తీసుకునేందుకు పనులు ప్రారంభించారు. ఈ ఎత్తిపోతల పథకం దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారు. దీనిని పూర్తి చేసి సీమ ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయాలి, కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వీటిని పూర్తి చేస్తాం. సీమ పౌరుషం ఉంటే సీమ రావాల్సిన నీటి హక్కులను ప్రశ్నించాలి.నేషనల్ లా యూనివర్సిటీను కూడా తిరిగి తీసుకొనేందుకు టిడిపి కూటమి నేతలు ఆలోచించాలి..లేదంటే సీమ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. సీమ ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్ఆర్సీపీ పోరాటం చేద్దాం అని అన్నారు. చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ స్థాయి నుండి చైతన్యం చేసి సీమ హక్కుల కోసం పోరాటం చేయాలి, ప్రతిఘటించాలి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి,మాజీ మంత్రి సాకే శైలజానాథ్ , కర్నూలు జిల్లా అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి ,కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్త శ్రీమతి బుట్టా రేణుక కర్నూలు జిల్లా అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు ఆదోని మాజీ శాసనసభ్యులు వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం శాసన సభ్యులు వై బాల నాగిరెడ్డి, ఆలూరు శాసన సభ్యులు విరూపాక్షి , ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి, కర్నూలు జడ్పీటీసీ ఛైర్మెన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ డా. మధుసూదన్ , రాష్ట్ర అధికార ప్రతినిధి బీవై రామయ్య , రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి , విజయా డైరీ ఛైర్మెన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి , పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి 10 సూత్రాల పురోగతి అత్యంత కీలకం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా రూపొందించిన 10 సూత్రాలు జిల్లా అభివృద్ధికి అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, నైపుణ్యం,ఉపాధి కల్పన, ఫార్మర్ అగ్రిటెక్ , స్వచ్ఛాంధ్ర తదితర 10 సూత్రాల అమలు పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా 10 సూత్రాలను రూపొందించారని, ఈ 10 సూత్రాలు చాలా ముఖ్యమైనవి అన్నారు. ప్రస్తుతం చేపట్టిన నీటి భద్రత జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా పాత నీటి వనరులన్నింటినీ పునరుద్ధరిస్తున్నాం అన్నారు. ప్రతి చుక్కను భూగర్భంలోకి పంపడమే మన లక్ష్యం అన్నారు. దీనివల్ల అగ్రికల్చర్, హార్టికల్చర్ పంటలకు నీటి భద్రత లభిస్తుందన్నారు. అంతేకాకుండా, నీటి లభ్యత పెరగడం వల్ల విద్యుత్ వినియోగం కూడా తగ్గుతుందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పించి తలసరి ఆదాయాన్ని పెంచినా, అది 'జీరో పావర్టీ' కు దారితీస్తుందన్నారు. 'జీరో పావర్టీ'లో సెర్ప్ ద్వారా 'వే సైడ్ అమినిటీస్' ఏర్పాటుకు సంబంధించి ఎస్.హెచ్.జి గ్రూపులతో మాట్లాడి, ఎవరికి ఆసక్తి ఉందో కనుక్కొని ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇందులో భాగంగా వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి, లోన్లు ఇప్పించి వారిని ప్రోత్సహించాలన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఫ్యామిలీ ప్లానింగ్ టార్గెట్లు చేయకపోతే అంతిమంగా పెంచాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లను తగ్గించడానికి రూపొందించిన యాక్షన్ ప్రణాళిక ను తీసుకొని రావాలని కలెక్టర్ డి ఎమ్ హెచ్ ఓ కార్యాలయం వారిని ఆదేశించారు.వ్యవసాయం మరియు అగ్రిటెక్ కి సంబంధించి వర్షపాతం తక్కువగా ఉన్నందున, వాతావరణ పరిస్థితులకు తగిన పంటలను ఎంచుకోవాలనే విషయాలను రైతులకు తెలియచేయాలన్నారు. దిగుబడి పెంచడానికి మిశ్రమ పంటలు మరియు అంతర పంటలు వేసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కు సంబంధించి కేవలం అవేర్నెస్ క్యాంపులు, గ్రామ సభలే కాకుండా, గ్రామాల్లో ప్రధాన, మధ్యస్థ, చిన్న కాలువలు ఎన్ని ఉన్నాయి వాటిని తరచుగా శుభ్రం చేస్తున్నారా? లేదా? ఘన వ్యర్థాలు, ద్రవ వ్యర్థాలు ఎంత వస్తున్నాయి, వాటిని ఏ విధంగా ట్రీట్ చేస్తున్నారు అని దృష్టి పెట్టాలని కలెక్టర్ డి పి ఓ ను ఆదేశించారు. స్వచ్ఛ రథాలు ప్రతి నెల మండలంలోని న అన్ని గ్రామాలను కవర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కింద వ్యవసాయదారులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్తును అందించడానికి సోలార్ ప్లాంట్స్ ఏజెన్సీలను గుర్తించి, ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రధాన విద్యుత్ గ్రిడ్‌పై ఆధారపడకుండా, పునరుత్పాదక శక్తి (ఖీవనివలిజీఎశ్రీవ ఇనివతీణఎ) ద్వారా విద్యుత్ అందించడం ద్వారా భవిష్యత్తులో ఖర్చును ఆదా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో సిపిఓ భారతి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంపై గ్భ్రాంతి వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్



మంత్రాలయం , ఏప్రిల్ 16,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి లు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదం పరిస్థితి పై మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మిగనూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి తహశీల్దార్ రమాదేవి తో కలిసి మృతదేహాలను పరిశీలించి , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను తరలించడానికి ప్రభుత్వం తరఫున అంబులెన్సును ఏర్పాటు చేస్తామన్నారు. వారితో పాటు టీడీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ , మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , ఉన్నారు.

# మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కార్యక్రమం

**మీ రక్షణ - మా బాధ్యత " అవగాహన ర్యాలీకి శ్రీకారం**
**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించినఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు " మీ రక్షణ - మా భాద్యత పేరుతో కర్నూలు మెడికల్ కళాశాల ఆటోడియంలో గురువారం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయంలో సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చట్టాల పై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం కోసం 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ



సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలు, పట్టణాలు ,గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. నిరంతరం మహిళల భద్రత, రక్షణకు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. మహిళలతోపాటు యువతకు కూడా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మహిళా పియస్ డిస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. వారి గురించి వాకాబు చేస్తూ ఉండాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు మాట్లాడుతూ మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రిటైర్డ్ ఐసీడిఎస్ అధికారి జుబేదా బేగం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మంచి విలువలు నేర్పించాలన్నారు. అనంతరం ఎస్పీ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్ల ను శాలువా , మెమొంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు, డా. సింధియా శుభప్రద, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా. మాధవి శ్యామల ఐసిడిఎస్ నుండి అనురాధ, అడ్వకేట్ నాగలక్ష్మి, సిఐ లు మధుసూదన్ రావు,రామయ్య నాయుడు, శేషయ్య, శివశంకర్ , విక్రమ సింహ , మన్సురుద్దీన్, మారుతి శంకర్, శ్రీధర్ , మహిళా శక్తి టీం పోలీసులు పాల్గొన్నారు.


## దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణంను ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, ఏప్రిల్ 16 (శ్రీ చక్ర ): కర్నూలులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్)ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కార్యాలయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. వన్ స్టాఫ్ కేంద్రంలో చేరేవారి వివరాలు, రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని, అలాగే సంబంధిత అధికారుల సంతకాలు ఖచ్చితంగా తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బాధితులకు విక్టిమ్ కంపెన్సేషన్ త్వరగా అందేలా కృషి చేయాలని అక్కడికి సిబ్బందిని ఆదేశించారు. లీగల్ సర్వీసెస్ చట్టం -1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. భోజన వసతి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా చట్ట పరమైన సమస్యలు వస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొనారు.

## పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఉపయోగించుకోవాలి: నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన 6 ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 30 లోపు ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకునే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. శివారు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతాలకు సమీపంలోని సచివాలయాల్లోనే ప్రత్యేక కౌంటర్లలో చెల్లింపులు చేసుకోవచ్చన్నారు.దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్‌ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఈ ప్రత్యేక కౌంటర్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో జనరద్దీ, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

## మంత్రాలయం చిలకల డోణ వద్ద రోడ్డు ప్రమాదం

### 8 మంది మృతి, 12 మందికి గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): మంత్రాలయం మండలం, చిలకల డోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎమ్మిగనూరులో ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రులను కర్నూలుకు పంపించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం 12 మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున బొలెరో వాహన డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపడంతో డివైడర్ దాటి అవతలి రోడ్డు పై కి వెళ్లి అశోక లైల్యాండ్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. మంత్రాలయం దర్శనార్థం బొలెరో వాహనంలో కర్ణాటకకు చెందిన 20 మంది భక్తులు ప్రయాణం చేస్తుండగా, ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు నిద్ర మత్తులో వాహనం నడపకూడదన్నారు. నిద్ర వస్తే ప్రక్కకు వాహనం ఆపి విశ్రాంతి తీసుకోవాలన్నారు. కర్నూలు ఎస్పీతో పాటు సిఐలు మధుసుధన్ రావు, శివశంకర్, శేషయ్య ఉన్నారు.



## నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి పరిశ్రమలలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి జిల్లాలో ఉన్న పరిశ్రమలలో వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధి కల్పన అధికారిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అంశం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్, ఐటిఐ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు కన్స్ట్రక్షన్ రంగాలు, ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ తీసుకోవాలని ఆసక్తి ఉంటే, వారి వివరాలను సేకరించాలన్నారు. 'డ్రోన్ సిటీ' వస్తున్న నేపథ్యంలో, విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడంపై దృష్టి సారించాలన్నారు. దీని కోసం ఎఎమిఆఓ వంటి సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. మహిళలకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో శిక్షణ ఇవ్వడం, వారు తయారు చేసిన ఉత్పత్తులను (ఉదాహరణకు: చిరుధాన్యాల ఉత్పత్తులు - ఓతిశ్రీశ్రీవబిబ) అన్ని రిటైల్ షాపులకు సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రీన్ స్కిల్లింగ్ కాన్సెప్ట్ కింద పునరుత్పాదక ఇంధన రంగంలో యువతకు శిక్షణ ఇచ్చి 12,000 ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నెడ్ క్యాప్, ఉపాధి కల్పన అధికారిని ఆదేశించారు. ఐటిఐ, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు, ఉన్నత విద్యలో ఆసక్తి ఉన్న వారికి స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇప్పించి, ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్, డి ఈ ఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోక రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన త్రీ స్టార్స్ (షేక్/నెల్లూరు/కోకర్ల)

కోట : ఏప్రిల్ 16 (శ్రీ చక్ర): ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ని కోట మండలంలోని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,పెన్నక్క చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ లు గూడూరు లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం త్రీ స్టార్స్(షేక్/నెల్లూరు/కోకర్ల) మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు,మనందరి వెన్నంటి ఉండే నాయకుడు గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎంపికైన శుభ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశామని చెప్పారు.అదేవిధంగా భవిష్యత్తు లో ఇలాంటి మరెన్నో పదవులు పొందాలని తెలిపారు.ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేసిన విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు గుర్తించి ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని దక్క పెట్టడం ఆనందదాయకంగా ఉందని గుర్తు చేశారు.



# నీటి భద్రత, సంరక్షణ లో సాగునీటి సంఘాల పాత్ర కీలకం

### జలధార - జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర); నీటి భద్రత, సంరక్షణ లో సాగునీటి సంఘాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జలధార - జల హారతి కార్యక్రమ నిర్వహణపై సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలధార - జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం, నీటి వనరులు సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు, కాలువల అనుసంధానం, భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం, చెక్ డ్యాములు, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జిల్లాలో ప్రతి గ్రామంలో నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి , భూగర్భ జలాలను ఏ విధంగా పెంచుకోవాలి అన్న అంశాలపై చర్చించాలన్నారు. గత సంవత్సరం జిల్లాలో మంచి వర్షాలు పడటం వలన జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టం 6.6 మీటర్లుగా ఉందని, కానీ కోసిగి ప్రాంతంలో 27 మీటర్ల లోతులో నీరు ఉన్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో భూగర్భ జలాలు గణనీయంగా పెంచడానికి సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా లో కేవలం 20 శాతం భూములు మాత్రమే నీటి సరఫరా ద్వారా వ్యవసాయం జరుగుతుందని, మిగిలిన 80 శాతం భూములు వర్షాధారం పై ఆధారపడి ఉన్నవని, అందువల్ల నీటి ని కాపాడుకొని భూగర్భ జలాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వరి పంటకు 22 శాతం నీరు అధికంగా ఖర్చవుతుందని, వరికి బదులుగా ఇతర పంటలను పండించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జలవనరుల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.తుంగభద్ర ఎల్‌ఎల్సీ కాలువకు మరమ్మత్తుల నిమిత్తం రూ.380 కోట్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి , ఏపీ సాక్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ మూర్తి ,ఈఈ వెంకట రాముడు , డిఈ లు కృష్టన్న , షఫీల్లా , నారాయణ, జిలాని బాషా, విద్యాసాగర్ లు ,నీటి సంఘాల అధ్యక్షులు రామస్వామి, గోవర్ధన్ రెడ్డి , తుగ్గలి రామాంజనేయులు , మాధవరం అనంతసేనారెడ్డి, ఏపీ సాక్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ మూర్తి, తుంగభద్ర ప్రాజెక్ట్ ఎల్ ఎల్ సి సాగు నీటి సంఘం అధ్యక్షులు టిప్పుసుల్తాన్ , గాజుల దిన్నె ప్రాజెక్ట్ మల్లికార్జున గౌడ్ మరియు స్థానిక వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, ఏప్రిల్ 16 (శ్రీచక్ర): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం కమంత్రాలయం మండలం చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను కలెక్టర్ పరామర్శించారు. వైద్యుల తో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తెల్లవారుజా మున 3:00 నుండి 3:30 గంటల ప్రాంతంలో 23 మందితో చిక్ మంగళూరు నుండి మంత్రాలయం వెళుతున్న ఒక ఓపెన్ టాప్ బొలెరో వాహనం, ఎమ్మిగ నూరు నుండి మంత్రాలయం వెళ్లే మార్గంలో ప్రమాదానికి గురైందన్నారు. మంత్రాలయానికి దాదాపు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిలకలడోన - గూడూరు క్రాస్ వద్ద గల టోల్ ప్లాజా సమీపంలో సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ప్రయాణం చేస్తున్న 23 మందిలో 8 మంది మరణించారన్నారు. వీరిలో ఇద్దరు పురుషులు, ఐదుగురు మహిళలు మరియు ఒక చిన్నారి ఉన్నారన్నారు. గాయపడిన వారిలో ప్రస్తుతం ఆరుగురు కర్నూలు ఉఉఈ లో, ఇద్దరు ఆకాష్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు ఇద్దరికి తలకి తీవ్ర గాయాలు అవ్వడంతో వారి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో ఉన్న 8 మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తి చేసి, వారిని స్వస్థలమైన చిక్ మంగళూరుకు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరికొందరు స్వల్ప గాయాలతో ఎమ్మిగనూరులో చికిత్స పొందుతున్నారన్నారు. కలెక్టర్ వెంట కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు

## గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చాపల.శ్రీనివాసులు



కోట :ఏప్రిల్16(శ్రీ చక్ర):ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ని ఆయన నివాసం నందు కోట మండలం చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల. శ్రీనివాసులు గూడూరు లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం చాపల శ్రీనివాసులు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు,మా వెన్నంటి ఉండే నాయకుడు గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎంపికైన శుభ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశామని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తు లో ఇలాంటి మరెన్నో పదవులు పొందాలని తెలిపారు.

## శ్రీ మఠంలో అన్నదాన సేవకు రూ. 2 లక్షలు


మంత్రాలయం , 16,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో సంపూర్ణ అన్నదాన సేవకు బెంగళూరుకు చెందిన సూర్యనారాయణ కుటుంబ సభ్యులు రూ. 2 లక్షల విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు గురువారం తెలిపారు. వారికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఫల మంత్రాక్షితాలు ఇచ్చి ఆశీర్వదించారు.


# జలధార - జలహారతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం

### భూగర్భ జలాల పెంపుకు విస్తృత చర్యలు

### 7 గ్రామాలకు ఉపయోగపడే నీటి నిల్వ ప్రాజెక్ట్‌కు ఆమోదం

### ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





డోన్, ఏప్రిల్ 16 (శ్రీచక్ర) : జిల్లాలో అమలవుతున్న 'జలధార - జల హారతి' కార్యక్రమంలో ప్రజలు విస్తృతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామంలోని ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్టును ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, డోన్ ఆర్డీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల జలధార' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో రాళ్లకు తక్కువ రంధ్రాలు ఉండటంతో వర్షపు నీరు భూమిలోకి చొరబడకుండా పారిపోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతోందని వివరించారు. 'రిడ్జ్ టు వ్యాలీ' విధానంలో నీటి సంరక్షణ పనులు చేపడుతున్నట్లు పేర్కొంటూ, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భంలోకి ఇంకించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పర్కొలేషన్ ట్యాంకులు, డగ్ అవుట్ పాండ్లు, రాక్ ఫిల్ డ్యామ్‌లు, చెక్ డ్యామ్‌లు నిర్మించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు. ఎద్దుపెంట రిజర్వ్ ఫారెస్ట్ నుండి వచ్చే సహజ వాగులను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరచాలని ఉపాధి హామీ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఫారెస్ట్-రెవెన్యూ సరిహద్దులో కొత్త పర్కొలేషన్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు కొత్త పనులకు 7-10 రోజుల్లో అనుమతులు మంజూరు చేసి వేగంగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా భౌగోళిక పరిస్థితులను వివరిస్తూ, అడవులు, సాగునీటి ప్రాంతాలు, ఖనిజ వనరులు ఉన్న ప్రాంతాలుగా విభజన ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, రైతులు అందుబాటులో ఉన్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించేందుకు మట్టి పరీక్షలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, ప్యాక్ హౌస్‌లు, కమ్యూనిటీ ఫామ్ పాండ్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే రెండు నుండి మూడు సంవత్సరాల్లో ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎర్ర నేలలకు అనుకూలంగా కందులు వంటి పంటలను ఉద్యానవన పంటలతో కలిపి సాగు చేస్తే రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని సూచించారు.

## స్వీయ గణనతో సమగ్ర సమాచారం భద్రం జనాభా స్వీయ గణన చేసుకున్న మంత్రి సుభాష్



రామచంద్రపురం, ఏప్రిల్ 16( శ్రీచక్ర)భారతదేశ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన స్వగృహంలో స్వీయ గణన పోర్టల్ ద్వారా గురువారం తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వీయ గణన విధానాన్ని ప్రతి కుటుంబం వినియోగించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరు తమ కుటుంబ వివరాలను స్వీయ గణన పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన జనాభా గణనకు సహకరించవచ్చని మంత్రి తెలిపారు. ఇది దేశ అభివృద్ధికి కీలకమైన అంశమని పేర్కొన్నారు .ప్రభుత్వ సంక్షేమ పథకాల సరైన అమలుకు జనాభా గణన ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే జనాభా గణన సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, అవసరమైన సమాచారం సమయానికి అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని బాధ్యతా యుతంగా పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ ఆర్ రాజు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనగణన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం పట్టణంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలుపన్ను వసూళ్ల.నిర్లక్ష్యంపై .మున్సిపల్ సిబ్బంది పై మండిపాటు.



మార్కాపురం ఏప్రిల్ 16 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలో గురువారం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్ళి కౌన్సిల్ ఛాంబర్, కార్యాలయ ఆవరణను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ కు వెళ్లి రికార్డులను పరిశీలించి, పన్ను వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వసూలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రతినెల సచివాలయం సిబ్బంది కి టార్గెట్లు ప్రకటించి తనకు రిపోర్టు పంపాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని 16వ సచివాలయానికి చేరుకొని అక్కడ సైతం రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పన్ను వసూళ్ల లో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు సాగాలన్నారు. అక్కడి నుంచి ఎస్ వి కె పి కళాశాల నుంచి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు మధ్యలో నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా ఎండిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటి నాటాలన్నారు. అనంతరం తర్లుపాడు రోడ్డు లోని నీటి ట్యాంక్ వద్దకు వచ్చి... నీటి శుద్ధి కేంద్రాలు లు, ఫిల్టర్ బెడ్ల ను పరిశీలించారు. నీటి పంపింగ్, నీటి నాణ్యత పరీక్షల విధానాన్ని మున్సిపల్ సిబ్బందిని.అడిగి .తెలుసుకున్నారు. వేసవి లో లేకేజి ల సమస్యలు లేకుండా స్వచ్ఛమైన నీటిని పట్టణ ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఏఈ భూపాల్ రెడ్డి, సర్వేయర్ సంజీవయ్య, ఇతర మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## నారీశక్తి వికాసమే వికసిత భారత్ లక్ష్యం.మహిళా సాధికారతే ఎన్ డి ఏ కూటమి ధ్యేయం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి డాక్టర్ ఏలూరి

మార్కాపురం ఏప్రిల్ 16 (శ్రీ చక్ర)మార్కాపురం ×అమరావతి:×తల్లి రూపంలో ప్రేమ సముద్రం.,చెల్లి రూపంలో మమత మంజీరాలు, భార్యగా నిలిచే బలమైన తోడు, నేతగా మారితే దేశానికి దారి చూపు అని మహిళలను ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.. మహిళల సాధికారతకు దారితీసే మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రదర్శించిన మహోన్నత సామాజిక దృక్పథం దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని రామచంద్రారెడ్డి అన్నారు. "ఈ బిల్లుకు క్రెడిట్ నాకేమీ వద్దు, మీ ఖాతాలో వేసుకోండి" అంటూ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చెప్పిన మాటలు ఆయన గొప్ప మనసును చాటుతున్నాయని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి అనే అత్యంత కీలక అంశంలో రాజకీయాలకు తావులేకుండా అన్ని పార్టీలు ఒకే దారిలో నడవాలని ప్రధాని మోదీ ప్రతిపక్షాలకు ఇచ్చిన హితబోధను ఆయన గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక బిల్లును ప్రతి పార్టీ తమ విజయంగా భావించాలన్న ప్రధాని సందేశాన్ని విపక్షాలు ఆచరణలో పెట్టాలని కోరారు.. మహిళలకు అధికారం ఇవ్వడం అంటేనే వికసిత భారత్‌కు బలమైన పునాది వేయడమేనని ఏలూరి అన్నారు. మహిళలు ముందుకు వస్తే దేశానికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని, సమగ్ర.అభివృద్ధికి.సాధ్యమవుతుందని తెలిపారు.గతంలో మహిళలపై ఉన్న చిన్నచూపు, రాజకీయ స్వార్థాల కారణంగా ఈ బిల్లు నిలిచిపోయిందని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్ల మహిళలకు న్యాయం ఆలస్యమైందని విమర్శించారు.ఇప్పటికైనా రాజకీయాలు పక్కనపెట్టి మహిళల సాధికారత, భవిష్యత్తు కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సాధికారత విషయంలో అడ్డంకులు సృష్టిస్తే మహిళా లోకం క్షమించదని ఆయన హెచ్చరించారు. మహిళలకు సమాన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే అసలు మార్గమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.



# గూడూరు ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి...,

తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ...
సేవాగుణం కలిగిన నాయకుడికి సముచిత స్థానం లభించిందంటూ హర్షాతిరేకాలు...
భవిష్యత్తులో సునీల్ కుమార్‌ను మంత్రిగా చూడాలన్నదే మా ఆకాంక్ష...

కోట :ఏప్రిల్ 16 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నియమితులైన నేపథ్యంలో కోట మండలం గూడలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం గూడూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో పాశిం సునీల్ కుమార్‌ను కలిసిన వెంకటకృష్ణారెడ్డి ఆయనకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి,పూలమాల వేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే తమ అభిమాన నేత సునీల్ కుమార్‌కు పార్టీలో ఉన్నత పదవి దక్కడం శుభపరిణామమని పేర్కొన్నారు.డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.పాశిం సునీల్ కుమార్ పేద ప్రజల పట్ల అపారమైన సేవాభావం కలిగిన నాయకుడని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని కొనియాడారు.కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం తపించే పొలిటికల్ లెజెండ్ పాశం సునీల్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా భవిష్యత్తులో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ను మంత్రి పదవిలో చూడాలన్నదే తనతో పాటు గూడలి గ్రామ ప్రజలందరి బలమైన ఆకాంక్ష అని ఈ సందర్భంగా వెల్లడించారు.



# రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి 22 నెలల్లో రూ40 కోట్లు

రూ.68 లక్షలుతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం.మంత్రి వాసంశెట్టి సుభాష్.





రామచంద్రపురం, ఏప్రిల్ 16( శ్రీచక్ర)రామచంద్రపురం మునిసిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రజా సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు పనులను ప్రారంభిస్తూ పట్టణ అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చారు. గడిచిన 22 నెలల్లో రామచంద్రపురం పట్టణంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సుభాష్ వెల్లడించారు. మున్సిపల్ సాధారణ నిధులు 14 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు 2.40 కోట్లు, ప్రత్యేక నిధులు 3 కోట్లు, రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించిన 3 కోట్లు, ప్రత్యేక నిధులు రెండు పాయింట్ 2.25 కోట్లు తో అభివృద్ధి చేశామన్నారు. అలాగే పట్టణంలో త్రాగునీరు పైపులైన్లు కోసం అమృత్ 2.0 పథకం కింద 15.75 కోట్లు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో నిర్వహిస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా గురువారం ఒక్కరోజే రూ.68 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టమని మంత్రి సుభాష్ వెల్లడించారుఈ అభివృద్ధి పనుల ద్వారా రామచంద్రపురం పట్టణంలో మరిన్ని మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రతి వార్డులో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమల.హైస్కూల్10.తరగతి .సి.బి.ఎస్ ఈ.ఫలితాలలో. అద్భుత ప్రతిబ










మార్కాపురం ఏప్రిల్ 16 (శ్రీ చక్ర)మార్కాపురం కమలా హై స్కూల్ విద్యార్థులు నిన్న విడుదలయిన. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ. ఎడ్యుకేషన్. 10వ తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సంవత్సరంలో మా పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. గరిష్టంగా ప్రవల్లిక 500 లకు గాను 454 మార్కులు, హరిప్రియ 447/500, కుసుమంజలి 442/500 మార్కులు సాధించారు . అదేవిధంగా, 10 మంది విద్యార్థులు కోర్ సబ్జెక్ట్ నందు 400కు పైగా మార్కులు సాధించడం పాఠశాల యొక్క విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తుంది. 10వ తరగతి ఫలితాల కోసం, అబాఇ సాధారణంగా ఉత్తమమైన ఐదు ప్రధాన. సబ్జెక్టు పరిగణలోకి తీసుకుంటుంది పర్సెంటేజ్(శాతం)గణన మరియు మెరిట్ అంచనా ఈ ఐదు ాబీఎతీవఇబిబ ఆధారంగానే.నిర్వహించబడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప్ రంజన్ తెలియ జేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ. పి.పవన్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి పి. సింధుజ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కష్టంతో పాటు, క్రమశిక్షణ మరియు అంకిత భావాన్ని ప్రశంసిస్తూ, వారి విజయంలో భాగస్వాములైన ప్రిన్సిపాల్ డా.స్వరూప్ రంజన్ గారిని మరియు ఉపాధ్యాయులను అభినందిస్తూ తల్లిదండ్రుల సహకారాన్ని కూడా గుర్తుచేసుకున్నారు. కమలా హై స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మరియు విద్యా ప్రతిభను పెంపొందించడంలో నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు

# నారీ శక్తి వందన్ అధినయమ్ – నమో నరేంద్ర మోడీ – నారీ శక్తికి పట్టం కట్టిన నరేంద్ర మోడీ కి ప్రత్యేక అభినందనలు

మార్కాపురం ఏప్రిల్ 16 (శ్రీ చక్ర) మార్కాపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ. ఈ రోజు (ఏప్రిల్ 16 వ తేదీ) నుండి మూడు రోజులపాటు జరుగునున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో నారీ శక్తి అధినియమ్× బిల్లు చట్టసభలలో మహిళలకు 33% శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ప్రవేశపెట్టబోతున్నట్లు తెలియజేశారు.ఈ బిల్లు చారిత్రాత్మకమైన చట్ట మన్నారు.మన దేశ జనాభాలో 50 శాతం పైన మహిళలు ఉన్నప్పటికీ ప్రస్తుతం పార్లమెంటులో కేవలం 14% శాతం మాత్రమే మహిళా పార్లమెంటు సభ్యులు ఉన్నారని, చట్టసభలలో మహిళల అధిక సంఖ్యలో ఉండడానికి గాను మాజీ ప్రధానమంత్రి శ్రీ దేవ గౌడ టైమ్ లో ఒక పర్యాయం, బిజెపి తేది 23/08/2023 మరోసారి పార్లమెంటులో మహిళా రిజర్వేషన్.బిల్లు.ప్రవేశపెట్టినప్పటికీ అప్పుడు రాజకీయ పార్టీల సరైన మద్దతు లేక ఆమోదం పొందలేక పోయినదని,ఈ నెల 16 వ తేది నుంచి 3 రోజుల పాటు జరుగు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో 33% శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టుతున్నరని, ఈ శుభ తరుణంలో.ఈ బిల్లును ఆమోదించడానికి రాజకీయాలకు అతీతంగా... పార్లమెంటులో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు... అన్ని పక్షాల చెందిన మొత్తం పార్లమెంటు సభ్యులు చారిత్రాత్మకమైన బిల్లుకు మద్దతు ఇచ్చి ఆమోదించాలని కోరారు.ఈ బిల్లు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరకాల స్వప్నమని, యావత్ భారత దేశ మహిళల యొక్క చిరకాల వాంఛ – కోరిక అన్నారు. భారతదేశం ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకున్నదని, ఈ దేశానికి 1947 స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 2047 నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతుందని, అప్పటికి మన వికసితభారత్× లక్ష్యాన్ని మహిళాసాధికారతను× సాధించడానికి నారి శక్తి వందన్ అధినియమ్ 33% శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొంది చట్టం అయితే ఈ దేశంలో ఉ ండే మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 2029 తదుపరి జరుగు పార్లమెంటు/రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మన మహిళా సోదరీ, సోదరీమణులు,మన ఆడబిడ్డలు మన దేశంలో




ఉన్న చట్టసభలలో 33% శాతం మంది మహిళలు ప్రాతినిధ్య వహించే గొప్ప అవకాశం, చిరకాల స్వప్నం నేరవేరుతున్న ఈ శుభ సందర్భంగా మన దేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక అభినందనలతో కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. భారత పార్లమెంటు ఉభయ సభలలో ఉన్న మొత్తం (అన్ని పక్షాల) గౌరవ పార్లమెంటు సభ్యులు,యావత్ భారతదేశంలో ఉన్న మహిళలు పార్లమెంటు సభ్యులు,దేశంలో ఉ న్న.మహిళా.శిరోమణులు,యావత్ భారత దేశ ప్రజలు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి సంపూర్ణ,నైతిక మద్దతు ఇవ్వాలని ఫోన్ నెంబర్ : 9667173333 టోల్ ఫ్రీ మొబైల్ నెంబర్ కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇస్తూ కాల్ చేయాలని వినమ్ర పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ నుండి కంభం బస్టాండ్ సెంటర్ వరకు ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు,33% శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా కేక్ కట్ చేస్తూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బిజెపి మైనార్టీ మోర్చా కార్యదర్శి శ్రీమతి షబాన , సీనియర్ నాయకురాలు శ్రీమతి శాసనాల సరోజిని బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీమతి మద్దాల లక్ష్మీ పట్టణ విద్యావేత్తలు శ్రీమతి గోళ్ళ అపర్ణ.శ్రీమతి సిద్ధం కృష్ణవేణి యాపర్తి సునీత, గూండాల భాగ్యలక్ష్మి, శ్రీమతి పూసల దేవిక ప్రసన్న, శ్రీమతి అంబరపూడి నారాయణమ్మ, చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ శ్రీమతి సుజాత. లెక్చరర్ కుమారి .కెహమిద బిజెపి మార్కాపురం నియోజక వర్గం ఇంచార్జీ శ్రీ.కృష్ణారావు ,జిల్లా హ్యూమన్ రైట్స్ ఉ యాంటీ కరప్షన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ వి బి ఎల్ కిరణ్ కుమార్ గారు,జిల్లా బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ ఖాదర్ భాషా చిన్న భాష గారు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీచక్ర

శుక్రవారం 17-04-2026

# రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి

అమరావతి,ఏప్రిల్16: ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు.

# వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

## అనంత మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్

అనంతపురం,ఏప్రిల్16: వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్–జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్–న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనడరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, డాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్డా టౌన్, కిషన్‌గంజ్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్–సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహార్స– యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహార్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు. ఈ రైలు సిమ్రి భక్తియార్పూర్, మన్సి, ఖగారియా, బెగుసరాయ్, న్యూ బరౌని, కియుల్, ఝాఝా, జసిది, మధుపూర్, చిత్తరంజన్, అశన్‌సోల్, దుర్గాపూర్, బర్ధామన్, డంకుని, ఖరగ్‌పూర్, బేలేశ్వర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, విజయనగరం, విశాఖపట్టణం, దువ్వాడ, విజయవాడ, గుత్తి, ధర్మవరం, హిందూపురం, యల్హంక స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

# గిరిజన నియోజకవర్గాలపై దృష్టి

కాకినాడ, ఏప్రిల్ 16, ప్రతి రాజకీయ పార్టీ వ్యూహకర్తలను నియమించుకుంటోంది. కానీ జనసేనకు ఇంతవరకు వ్యూహకర్తలు లేరు. అయితే తాజాగా పార్టీ ఆ ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన తరపున ఓ బృందం ఉత్తరాంధ్రలో సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో ఈ బృందం పర్యటించి వివరాలు సేకరిస్తోంది. అయితే ఈ సర్వే బృందం ఐపాక్ అని ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. ప్రస్తుతం జనసేన తరుపున సేవలందిస్తున్న వారు పక్క రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో జనసేన పరిస్థితి ఏంటి? అక్కడ ఏ పార్టీకి బలం ఉంది? జనసేన గ్రాఫ్ పెరిగిందా? అన్న వివరాలను ఆ సర్వే బృందం తెలుసుకుంటున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా విశాఖ జిల్లాలో జనసేన తరపున ఈ సర్వే జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటు మార్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. గిరిజన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే మొదట్లో అంతా అంచనా వేయలేకపోయారు కానీ.. పక్కా రాజకీయ వ్యూహంతోనే పవన్ కళ్యాణ్ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతుంది. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచేవారు గిరిజనులు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అయ్యారు. అయితే ఆ ఓటు బ్యాంకు తెలుగుదేశం ఎంత ప్రయత్నించినా వర్కౌట్ కాదు. అందుకే ఆ బాధ్యతలను పవన్ కళ్యాణ్ తీసుకున్నట్టు కనిపించారు. అందుకే తరచూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. కొండ శిఖర గ్రామాలకు సైతం రహదారులు నిర్మించారు. వారికి ప్రత్యేకంగా సొంత నిధులతో చాలా రకాల వసతులు కూడా సమకూర్చారు. అటు గిరిజనులు కూడా పవన్ కళ్యాణ్ విషయంలో ప్రత్యేక ప్రేమ చూపుతూ వచ్చారు.ఏపీలో ఆరు ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక పార్లమెంట్ స్థానం ఎస్టిలకు రిజర్వు అయింది. పునర్విభజనతో ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు పెరగనున్నాయి. మరోవైపు వచ్చే ఎన్నికల్లో సీట్లు ఎక్కువగా తీసుకోవాలని జనసేన భావిస్తోంది. తెలుగుదేశం పార్టీకి ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలపై పెద్దగా అంచనాలు లేవు. అందుకే అక్కడ పవన్ కళ్యాణ్ ను ప్రయోగిస్తున్నట్లు అర్థమవుతోంది. ఆయన సైతం తన వద్ద ఉన్న అటవీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలతో గణనీయంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారు.. గిరిజనులతో మమేకం అవుతున్నారు. అందుకే అక్కడ జనసేన గ్రాఫ్ ఎలా ఉందో తెలుసుకునేందుకు సర్వే సంస్థలను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే అవసరం అనుకుంటే ఐ ప్యాక్ టీమును పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జనసేన భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే గతంలో వైసిపికి పనిచేసిన వారు కాకుండా కొత్తవారిని నియమించుకునే అవకాశం కనిపిస్తోంది

# తండ్రి చాటు నుంచి.. తండ్రిని దాటేసే స్థాయికి..నారా లోకేష్...



## ఒక్కో మెట్టు ఎక్కుతూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా...

విజయవాడ, ఏప్రిల్ 16, చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌కి వారసత్వమే మొదటి సవాల్ అంటే ఆశ్చర్యం కలగొచ్చు. కానీ చంద్రబాబు కుమారుడు టీడీపీ భవిష్యత్ నేతగా ఎదగాలంటే లోకేష్ ప్రతీ అడుగులో విమర్శలు, పోలికల పరీక్షలు నెగ్గాల్సొచ్చింది. రాజకీయ ఆసక్తి ఉన్న యువకుడిగా ఆయన అర్హతలు వాటిముందు తూగలేక పోయాయి. కార్యకర్తల సంక్షేమం మొదటి భాధ్యతగా పార్టీలో అడుగుపెట్టి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇప్పుడు పార్టీకి భవిష్యత్ నేతగా ఎదగటం ఆషామాషీ కాదు. 2013లో రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఆయనపై 'వారసుడు' అనే ముద్ర బలంగా పడింది. ప్రతిపక్షాల నుంచి ఎదురైన వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆయన్ని మానసికంగా దెబ్బతీయాలని చూశాయి. ముఖ్యంగా ఆయన ప్రసంగ శైలి, తెలుగు ఉచ్చారణ మొదలు ను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు చేసిన విమర్శలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. కానీ, ఒకరకంగా ఆ విమర్శలే ఆయనను రాటుదేల్చాయి. లోకేష్ తన లోపాలను సరిదిద్దుకుంటూ, మౌనంగా తన పని తాను చేసుకుంటూ పోయారు.చంద్రబాబు నాయుడు పాలనపై దృష్టి పెట్టిన సమయంలో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యతను లోకేష్ భుజాన వేసుకున్నారు. 'కార్యకర్తల సంక్షేమ నిధి' ద్వారా వేలాది మంది కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇది ఆయనకు పార్టీ కేడర్‌లో బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు, క్లిష్ట సమయాల్లో కార్యకర్త వెనుక నిలబడటమేనని ఆయన నిరూపించారు.2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోవడం లోకేష్ రాజకీయ జీవితంలో ఒక పెద్ద కుదుపు. కానీ, ఆ ఓటమి ఆయన్ని నిరుత్సాహపరచలేదు. ఆవిర్భావం నుంచీ పార్టీ ఒక్కసారి కూడా గెలుచుకోని స్థానాన్ని ఎంచుకోవడమే పెద్ద సవాలు. అన్నీ వడ్డించిన విస్తరిలో భుజించడం ఆయనకు తేలికే.. కానీ తన ప్రయత్నమే కార్యకర్తలకు స్పూర్తిగా నిలవాలనే యత్నమే ఆయన పట్టుదలకు నిర్దర్శనం. అందుకే గెలిచిన ప్రత్యర్థి కంటే ఎక్కువగా నియోజకవర్గంలో గడిపారు. ఓడినా అక్కడే ఉండి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం ఆయన పట్టుదలకు నిదర్శనం. ఈ పట్టుదలే 2024లో అదే మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించారు.నందమూరి, నారా వారసుడిగా లోకేష్ కు గుర్తింపు ఉన్నా.. యువ గళం పాదయాత్ర ఆయన్ను నాయకుడిగా మార్చింది. 4,000 కిలోమీటర్లకుపైగా సాగిన ఈ సుదీర్ఘ యాత్రలో అన్ని వర్గాల వారితో మమేకమయ్యారు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకున్నారు. మండుటెండల్లో సైతం సాగిన ఈ యాత్రలో ఆయన తన మాట తీరును, బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మెరుగు పరచుకున్నారు. సమస్యలను అర్థం చేసుకోవడంలో లోకేష్ చూపిన చొరవ, ప్రత్యర్థుల విమర్శలకు ఆయన ఇచ్చిన కౌంటర్లు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ పాదయాత్ర ద్వారా లోకేష్ తనను తాను ఒక మాస్ లీడర్‌గా ఆవిష్కరించుకున్నారు.చంద్రబాబు నాయుడు అనుభవం ఒక ఎత్తయితే, లోకేష్ ఆధునికత మరో ఎత్తు. లోకేష్ తనకంటూ ఒక ప్రత్యేకమైన టీమ్‌ను నిర్మించుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిమ్మకాయల విజయ్ లాంటి కొత్తతరం నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీలో యువ రక్తాన్ని ఎక్కిస్తున్నారు. ఐటీ నిపుణులు, యువ మేధావులు, రాజకీయ విశ్లేషకులతో కూడిన ఈ బృందం పార్టీ ప్రచార శైలిని మార్చేసింది. డిజిటల్ మీడియాను ఉపయోగించుకోవడంలో, డేటా విశ్లేషణ ద్వారా నియోజకవర్గాల పరిస్థితులను అంచనా వేయడంలో టెక్నాలజీని అందిపుచ్చుకున్నారు లోకేష్. జెన్ – జెడ్ తరానికి తగినట్టు సోషల్ మీడియా వ్యూహాలు రచించే టీం ను ఏర్పాటు చేసుకున్నారు. ఎన్టీయార్, చంద్రబాబు తరం నాయకుల వారసులను చేరదీస్తూ భవిష్యత్ నాయకులతో పార్టీని సిద్ధం చేస్తున్నారు.గతంలో ఐటీ, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలోనే లోకేష్ తన పాలనలోనూ సమర్థత చాటుకున్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో రికార్డు స్థాయి పనులుచేసారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఆయన దృష్టి సారించారు. రోజువారీ ప్రభుత్వ సేవల్లో సరళత తీసుకురావడం ద్వారా పనిచేసే ప్రభుత్వం అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. వాట్సాప్ సేవలు తీసుకురావడంలో జాతీయ స్థాయిలో ఏపీ ఆదర్శంగా నిలిచింది. దాంతోపాటు పెట్టుబడులు భారీగా ఆకర్షించాలనే తపన చూపుతున్నారు. మర్రిచెట్టు నీడలో మరో చెట్టు ఎదగడం కష్టం. లోకేష్ తాత ఎన్టీఆర్ లాంటి ఆకర్షణ, చంద్రబాబు క్రమశిక్షణ,చాతుర్యం ముందు దిగదుడుపే. కానీ వారిని అందుకోవాలన్న ఆత్రంకన్నా తనదైన శైలిని ఏర్పరచుకోవాలనే పట్టుదల లోకేష్ లో కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు తర్వాత టీడీపీ భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నకు లోకేష్ తన పనితీరే సమాధానం అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం కేవలం పదవి దక్కించుకోవడం కాదు లక్షలాది కార్యకర్తల ఆకాంక్షలను మోసే బాధ్యత.

# ఆటలో 20 కోట్లు ...

తిరుపతి, ఏప్రిల్ 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన వైఫల్యాలు, అవినీతిని బయటపెడుతోంది కూటమి ప్రభుత్వం. ఇప్పటివరకు మద్యం కుంభకోణం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఇప్పుడు మరో కుంభకోణం పై ఫుల్ క్లారిటీ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భారీ అవినీతి జరిగిందని దర్యాప్తు లో తేలింది. రాష్ట్ర ప్రభుత్వానికి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కీలక నివేదిక ఇచ్చింది. అప్పట్లో క్రీడల శాఖ మంత్రిగా ఆర్కే రోజా ఉండేవారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ శాప్ చైర్మన్ గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఉండేవారు. ఇప్పుడు వారిద్దరి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్టు తెలుస్తోంది. తప్పకుండా అరెస్టు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. విజిలెన్స్ దర్యాప్తు పూర్తయింది. నివేదిక ప్రభుత్వానికి అందడంతో సీరియస్గా నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆడుదాం ఆంధ్ర పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. కానీ అప్పట్లో సుదీర్ఘకాలం కొనసాగాయి క్రీడా పోటీలు. క్రీడా పరికరాల కొనుగోలుతో పాటు నిర్వహణలోనూ అడుగడుగునా అవినీతి జరిగిందన్నది అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. దీనిపై కూటమి అధికారంలోకి రాగానే విచారణ ప్రారంభం అయింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత కొద్దిరోజులుగా ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో దర్యాప్తు కొనసాగింది. అయితే చివరిగా రూ.20.37 కోట్లు దోచుకున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నిగ్గు తేల్చింది. అయితే ఇందులో ఆర్కే రోజా తో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాత్ర ఉన్నట్లు తేలింది. దీంతో వారి అరెస్టు తప్పదన్న ప్రచారం మొదలైంది.ఏదైనా కాంట్రాక్టు అప్పగించే ముందు అనుభవం, అర్హతలు పరిశీలిస్తారు. కానీ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణ కాంట్రాక్టును తగిన అనుభవం, అర్హతలు లేని తమ కుటుంబ సన్నిహితుడికి కట్టబెట్టారు మంత్రి ఆర్కే రోజా. అప్పటి శాప్ చైర్మన్ హోదాలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తన ప్రధాన అనుచరుడిని ముందు పెట్టి అక్రమాలకు పాల్పడ్డారని దర్యాప్తు సంస్థ నిర్ధారించింది. అప్పట్లో ఆడుదాం ఆంధ్రకు సోషల్ మీడియాలో ప్రచారం పేరిట కూడా వైసిపి ఇన్ఫ్లుయెన్సర్లకు భారీగా నగదు మొట్ట చెప్పినట్లు తేలింది. బ్రాండింగ్, వీడియో, ఫోటోగ్రఫీ ల పేరుతో భారీగా నిధులు దుర్వినియోగం చేశారని స్పష్టం చేసింది.. నాసిరకమైన క్రీడా పరికరాలతో కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని గుర్తించింది. మంత్రి రోజా, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, అతని ప్రధాన అనుచరుడైన శాప్ ఐటీ కన్సల్టెంట్ జీకే కిషోర్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసును ఏసీబీ లేదా సిఐడి కి అప్పగించాలని విజిలెన్స్ అండ్ అన్ఫోర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.ఆడుదాం ఆంధ్రాలో రోజాతో పాటు సిద్ధార్థ రెడ్డి అవినీతి చేశారని స్పష్టంగా తెలిసిపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాలతో ఐప్యాక్ సభ్యురాలికి ప్రచార ఖర్చుల నిమిత్తం భారీగా కేటాయించినట్లు గుర్తించింది దర్యాప్తు సంస్థ. ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రమేయంతోనే కేటాయింపులు చేసినట్లు గుర్తించడం విశేషం. ఈ మొత్తం వ్యవహారంలో రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి టార్గెట్ కానున్నారు అన్నమాట.

# ఏడాదిలో 14 కోట్ల లడ్డూల విక్రయం

తిరుమల ఏప్రిల్ 16, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. 2025–2026కు సంబంధించి 13,95,43,231 లడ్డూలను విక్రయించారు. 2025–2026 (ఏడాదిలో)లో అదనంగా 1.76 కోట్ల లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. ఈ లడ్డూ విక్రయాల ద్వారా రూ.567 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది టీటీడీ ప్రస్తుతం రోజుకు 4 లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలు ఇలా ఉన్నాయితిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం తర్వాత లడ్డూ ప్రసాదాలను తీసుకుంటారు. గత ఏడాది కాలంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయాలు భారీగా పెరిగాయి. 2025–2026 వార్షిక ఏడాదిలో రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. 2024–2025 విషయానికి వస్తే 12,18,53,535 లడ్డూలను అమ్మారు. 2024–2025తో పోలిస్తే.. 2025–2026 (ఏడాదిలో) అదనంగా 1.76 కోట్ల లడ్డూలను విక్రయించారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది.. శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్క భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా కావాలనుకునే వారికి రూ. 50కి ఒకటి చొప్పున లడ్డూ అందిస్తోంది. 2025–2026 వార్షిక ఏడాదిలో లడ్డూల విక్రయాల ద్వారా రూ. 567 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/– చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.

# స్టీల్, సిమెంట్, కంకర లేకుండా ఇళ్లు

విజయవాడ, ఏప్రిల్ 16, ఇల్లు నిర్మించాలంటే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక వంటివి అవసరం. కానీ ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులలో ఇల్లు నిర్మించారు ఆర్కిటెక్ట్ కరుణాకర్ రెడ్డి. మూడున్నర వ్యవధిలోనే పాత పద్ధతిలో మోడ్రన్ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు. ఈ విధానంలో సహజ వనరుల వినియోగం 70 శాతం తగ్గుతుందని చెప్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని ఉపయోగించి, ఇలాంటి పర్యావరణహిత ఇల్లు కట్టినట్లు తెలిపారు.ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పెద్దల సామెత. ఇళ్లు కట్టాలన్నా, పెళ్లి చేయాలన్నా బోలెడు తతంగం ఉంటుందనేది దాని ఉద్దేశం. పెళ్లి సంగతి పక్కనబెడితే.. ఇల్లు కట్టాలంటే మాత్రం చాలా కావాల్సి ఉంటుంది. మనం కోరుకున్న రీతిలో, మనకు నచ్చిన విధంగా, పర్యావరణహితంగా ఇల్లు కట్టడమంటే చిన్నపాటి యజ్ఞం చేసినట్టే. ఇక ఇల్లు కట్టాలంటే ఇసుక, సిమెంట్, కంకర, స్టీల్ వంటి నిర్మాణ సామాగ్రి, వాటికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంటుంది. అయితే ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులు ఉపయోగించి అధునాతనమైన , అందమైన పర్యావరణహిత ఇల్లు కట్టొచ్చని చెప్తున్నారు కరుణాకర్ రెడ్డి అనే ఆర్కిటెక్ట్. ఈ విధానంలో ఆయన ఇల్లు నిర్మించారు.స్కాట్లాండ్‌లో తన చదువు పూర్తి చేసిన కరుణాకర్ రెడ్డి.. పర్యావరణ అనుకూల ఇళ్లను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో.. కంకర, సిమెంట్, స్టీల్, ఇసుక వంటివి ఏవీ అవసరం లేకుండానే అందమైన పర్యావరణహిత ఇళ్లను నిర్మించవచ్చని నిరూపిస్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టికి డంగు కలిపి.. ఈ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు కరుణాకర్ రెడ్డి. మరోవైపు పాతకాలంలో భవనాలు ఎలా నిర్మించేవారో అలాంటి విధానాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలా సంప్రదాయ పద్ధతిలో ఎకో ఫ్రెండ్లీ ఇళ్లు నిర్మిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు.సాధారణంగా ఇళ్లు కట్టే విధానంలో ప్లాస్టింగ్ చేస్తుంటారని.. దీని వలన వేడి ఉత్పత్తి కావటమే కాకుండా, కార్బన్ డై యాక్సైడ్ విడుదల అవుతుందని ఈయన చెప్తున్నారు. అలాగే ఇసుక, ఇటుక, కంకర వంటివి కావాల్సి వస్తుందని.. దీంతో వనరులు తగ్గిపోతున్నాయన్నారు. ఇలాంటివి పెద్దగా అవసరం లేకుండానే మనకు ఉన్న స్థలంలోని మట్టిని ఉపయోగించి, మన చుట్టూ ఉన్న వాటితోనే ఇల్లు కట్టినట్లు చెప్తున్నారు. పాతకాలం నాటి విధానాన్ని రీడిజైన్ చేసి మూడున్నర నెలలో ఇల్లు కట్టినట్లు తెలిపారు.మరోవైపు ఈ విధానంలో ఇల్లు కట్టాలంటే ముందుగా ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని, నేల స్వభావాన్ని పరీక్షిస్తారు. ఆ తర్వాత ఆ ఇంటిని రాయితో కట్టాలా లేక పూర్తిగా మట్టిగోడలు సరిపోతాయా అనేది నిర్ణయిస్తారు. ఇంటిని కట్టే స్థలంలోని నేల స్వభావాన్ని అనుసరించి, రాతితో కట్టాలా, పూర్తిగా మట్టిగోడలు నిర్మించాలా, ఎంత ఎత్తులో గోడలు కట్టాలనే విషయాలను డిజైన్ చేసుకుంటామని కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. ఇంటి రూఫ్ నిర్మాణం విషయానికి వస్తే పాతకాలంలో మాదిరిగా దూలాలను ఏర్పాటు చేసి.. కలిసి స్లాబ్ వేస్తామంటున్నారు. ఈ విధానంలో ఇల్లు కట్టడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని 70 శాతం వరకూ తగ్గించవచ్చంటున్నారు.ఈ విధానంలో సిమెంట్, ఇనుము బదులుగా సున్నం, మట్టి, కలప వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలను ఉపయోగిస్తారు. దీంతో ఈ ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉంటాయని.. మట్టి గోడలు సహజసిద్ధంగా వెంటిలేషన్ అందిస్తాయని అంటున్నారు.

# నాగాయలంక లో రోడ్డు ప్రమాదం

## ట్రాక్టర్ బోల్తాపడి పదిమందికి గాయాలు

అవనిగడ్డ,నాగాయలంక సాయిబాబా గుడి వద్ద కూలీల ట్రాక్టర్ బోల్తాపడి పదిమందికి గాయాలు అయ్యాయి. ప్రమాద బాధితులను స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం రిఫర్ చేసారు

# పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చుతున్నారా.. ఒక్కసారి ఇవి తెలుసుకోండి.



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం.. నెయ్యిలోని పోషక విలువలు: నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ ం, విటమిన్ ఆ, విటమిన్ ఇ మరియు విటమిన్ ఐ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ ం కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ ఆ ఎముకల ఆరోగ్యానికి మరియు కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ ఇ ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ ఐ రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. నూతన ఈవో, ఏఈవో - ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు: నెయ్యిలో ఉండే ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ ం, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది , ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ ఆ ఎముకలను బలంగా చేయడానికి , కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు , కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. ఖీవఞనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నేటినుండి వీరింటికి ధనలక్ష్మి.. దండోరా వేసి చెప్పిన గజకేసరి రాజయోగం" పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి? పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలవి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చరిత్రలో చీకటిరోజు: పాపం మూట గట్టుకున్నారు" నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం , ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి. అపోహ లు-వాస్తవాలు: నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మరియు సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం. ఏదైనా సందేహం ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!

చాలామంది జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినకూడదు అని చెప్తూ ఉంటారు. మరి కొంతమంది జ్వరం వచ్చినప్పుడు చికెన్ తిన్నా ఏమీ కాదని, ఎలాంటి అనుమానాలు లేకుండా చికెన్ తినవచ్చునని చెబుతూ ఉంటారు. అయితే అసలు జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినొచ్చా? జ్వరంతో బాధపడుతున్న సమయంలో తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలా? వైద్యులు ఏం చెబుతున్నారు? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జ్వరం వస్తే నాన్ వెజ్ తినొచ్చా ? జ్వరంతో బాధపడుతున్న సమయంలో నాన్ వెజ్ ఆహారాల జోలికి వెళ్ళకూడదు. చికెన్, మటన్ వంటి వాటికి దూరంగా ఉండాలని




చాలామంది చెబుతూ ఉంటారు, ఇక వైద్యులు కూడా జ్వరం వచ్చిన సమయంలో ఈజీగా డైజెస్ట్ అయ్యే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. సాధారణంగా జ్వరం వచ్చిన సమయంలో మన శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గిపోతుంది, జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి." నాన్ వెజ్ తింటే ఈ సమస్యలకు ఛాన్స్ అందుకే వైద్యులు నాన్ వెజ్ ఆహారాల కంటే సులభంగా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలని సూచిస్తారు. ఇక జ్వరం వచ్చిన సమయంలో మాంసాహారాన్ని తీసుకుంటే లివర్ పని తీరు మందగిస్తుంది. దీంతో జాండీస్ అయ్యే అవకాశం కూడా ఉంది. అందుకే జ్వరం వచ్చిన సమయంలో పచ్చ కామెర్ల సమస్య రాకుండా ఉండడం కోసం మాంసాహారాన్ని తీసుకోకుండా ఉంటేనే మంచిదని వైద్యులు చెబుతారు. చికెన్ తినొచ్చు కానీ... అలా తింటే ప్రమాదం మాంసాహారం మాత్రమే కాదు ఆయిల్ తో కూడిన కొన్ని రకాల ఆహారాలను కూడా తీసుకోకూడదు. త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాలను తినడం వల్ల అవి త్వరగా జీర్ణమై శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇక నాన్ వెజ్ లో చికెన్ తినడం సురక్షితమే అయినప్పటికీ విపరీతంగా మసాలాలు దట్టించి చేసిన నాన్ వెజ్ కూరలు మంచిది కాదని అవి జ్వరం వచ్చిన సమయంలో ఆరోగ్యానికి మరింత హాని చేస్తాయని చెబుతున్నారు. ఇలా చికెన్ తింటే పర్లేదు.. కానీ జాగ్రత్త అయితే ఒకవేళ తినాలి అనుకుంటే చికెన్ ను ఉడికించుకొని సూపు లాగా చేసుకుని తాగితే మంచిది. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలా కాకుండా కూరల లాగా వండుకొని తినడం బాగా మసాలాలు వేసి వండుకొని తినడం జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు నాన్ వెజ్ తినకుండా ఉంటేనే మంచిది.

# సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.

కొంతమంది జన్యుపరంగా సన్నగా ఉంటారు. మరికొందరికి పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, అధిక శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు (థైరాయిడ్, మధుమేహం) మొదలైన కారణాల వల్ల బరువు తక్కువగా ఉండవచ్చు. అయితే సన్నగా ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కేవలం కేలరీలు పెంచడం మాత్రమే కాకుండా, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా బరువు పెరగవచ్చు. సన్నగా ఉన్నవారు బరువు పెరగడానికి తీసుకోవలసిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. బరువు పెరగడానికి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత: బరువు పెరగాలంటే కేలరీలు ఎక్కువగా తీసుకోవాలి అనేది నిజం. కానీ, ఆ కేలరీలు జంక్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల నుండి కాకుండా పోషకమైన ఆహారాల నుండి రావాలి. పోషకమైన ఆహారం కండరాల నిర్మాణం, ఎముకల బలం , మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ంశ్రీబనీ ఖీవజీట "చలికాలంలో కళ్లమ్మట నీళ్లు కారుతుంటే ఇది తెలుసుకోండి" తినవలసిన ఆహారాలు: పాల ఉత్పత్తులు: పాలు ప్రోటీన్, కాల్షియం , విటమిన్ డి లకు గొప్ప వనరు. పెరుగు, చీజ్ , పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా బరువు పెరగడానికి సహాయపడతాయి. పాలలో కేలరీలు , పోషకాలు అధికంగా ఉంటాయి. "రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి!" గుడ్లు: గుడ్లు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా ఉంటాయి. గుడ్లను ఉడకబెట్టి లేదా ఆమ్లెట్‌గా తీసుకోవచ్చు. వెనుక : మాంసం ప్రోటీన్ , ఐరన్‌కు మంచి వనరు. చికెన్ , చేపలు మటన్ కంటే తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి. మాంసాహారులు బరువు పెరగడానికి వీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. పప్పులు , కాయధాన్యాలు: పప్పులు , కాయధాన్యాలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలకు మంచి వనరులు. రాజ్మా, శనగలు, పెసలు వంటివి బరువు పెరగడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?" నట్స్ , సీడ్స్ : నట్స్ , సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ , ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా లేదా మీ భోజనానికి జోడించవచ్చు. బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, అవిసె గింజలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. పండ్లు : పండ్లలో విటమిన్లు, ఖనిజాలు ,ఫైబర్ ఉంటాయి. అరటిపండులో కేలరీలు అధికంగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కూరగాయలు : కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు , ఫైబర్ ఉంటాయి. బంగాళాదుంపలు, చిలగడదుంపలు కార్బోహైడ్రేట్‌లకు మంచి వనరులు.

# మూత్రం వస్తున్నా ఆపుకుంటున్నారా.. అయితే మీ కిడ్నీలు ఎంత డేంజర్‌లో పడతాయో తెలుసా?



మూత్రం వస్తున్నా ఆపుకుంటే కలిగే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చాలా మందికి ఏదో ఒక సందర్భంలో ఈ అనుభవం ఎదురై ఉంటుంది. ప్రయాణాల్లో ఉన్నప్పుడు, మీటింగ్‌లో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణం చేత మూత్రాన్ని ఆపుకోవడం అనివార్యం కావచ్చు. కానీ ఇది తరచుగా జరిగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.మూత్రం ఎలా తయారవుతుంది?మన శరీరంలోని కిడ్నీలు రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు నీటిని మూత్రంగా మారుస్తాయి. ఈ మూత్రం మూత్రాశయంలో నిల్వ చేయబడుతుంది. మూత్రాశయం నిండినప్పుడు, మెదడుకు సంకేతాలు వెళ్తాయి, అప్పుడు మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలుగుతుంది.రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి! మూత్రాన్ని ఆపుకుంటే కలిగే తక్షణ సమస్యలు:మూత్రాశయం నిండినప్పుడు కడుపులో నొప్పి కలుగుతుంది. మూత్రాశయం నిండినప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట కలగవచ్చు. ఇది ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకుంటే, తరువాత మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా మంట కలుగుతుంది."జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!"మూత్రాన్ని తరచుగా ఆపుకుంటే కలిగే దీర్ఘకాలిక సమస్యలు:యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (జుఎ): మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే బ్యాక్టీరియా మూత్రాశయంలో వృద్ధి చెందుతుంది, దీనివల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీని వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట వచ్చే అవకాశం ఉంది. తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కిడ్నీలో రాళ్లు: మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. మూత్రంలో ఉండే ఖనిజాలు స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. చాలా అరుదైన సందర్భాల్లో, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల కిడ్నీల పనితీరు కూడా దెబ్బతినవచ్చు."శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!"మూత్రాశయం బలహీనపడటం: తరచుగా మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రాశయం యొక్క కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల మూత్రాన్ని నియంత్రించడం కష్టమవుతుంది. కొన్నిసార్లు, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రం ఆపుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు.మహిళల్లో ఎక్కువ ప్రమాదం:పురుషులతో పోలిస్తే మహిళల్లో జుఎ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి కారణం మహిళల యూరెత్రా (మూత్ర నాళం) పురుషుల యూరెత్రా కంటే పొట్టిగా ఉండటం. దీనివల్ల బ్యాక్టీరియా మూత్రాశయంలోకి సులభంగా చేరుతుంది.ఎంతసేపు ఆపుకోవచ్చు?సాధారణంగా, ఆరోగ్యకరమైన వ్యక్తి కొన్ని గంటల వరకు మూత్రాన్ని ఆపుకోగలడు. కానీ ఇది వ్యక్తి యొక్క శరీరం, తీసుకునే నీటి పరిమాణం, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయండి. రోజుకు తగినంత నీరు త్రాగండి. కెఫైన్ , ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.మూత్రాన్ని ఆపుకోవడం ఒక సాధారణ విషయంగా అనిపించవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి, మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయడం చాలా ముఖ్యం. తరచుగా జుఎ వస్తున్నా, మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట ఉన్నా, మూత్రం ఆపుకోలేకపోతే. కడుపులో లేదా వెన్నులో నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చలిగా ఉందని అతిగా కాఫీ తాగుతున్నారా? డేంజర్ జోన్లో పడ్డట్టే!

అసలే చలికాలం. చలి తీవ్రతను తట్టుకోవడానికి చాలామంది విపరీతంగా కాఫీలు, టీలు తాగుతూ ఉంటారు. వణికించే చలిలో వేడివేడిగా ఉండే కాఫీ తాగితే ఆ మజాయే వేరు అని ఫీల్ అవుతూ ఉంటారు. అయితే కాఫీ తాగడం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ, అతిగా తాగితే మాత్రం అనారోగ్యాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. కాఫీ ఎక్కువ తాగితే ఏం జరుగుతుంది? అధికంగా కాఫీ తాగితే ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అధికంగా కాఫీ తాగితే కొన్ని రకాల సమస్యలు శరీరంలో వస్తాయి. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ అవుతుంది. కాఫీ అధికంగా తాగే వారిలో ఛాతిలో మంట వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" కాఫీ ఎక్కువ తాగితే దుష్ప్రభావాలు అధికంగా కాఫీ తాగడం మన జీర్ణవ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కాఫీలో ఉండే కెఫెన్ జీర్ణాశయంలో అధికంగా ఆమ్లాలు ఉత్పత్తి అయ్యేలా చేసి ఎసిడిటీ బారిన పడేస్తుంది. దీని కారణంగా ఛాతీలో అసౌకర్యం కలుగుతుంది. కెఫిన్ శరీరంలో అధికంగా చేరితే రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. కాఫీ తాగే వారు అధికంగా తాగకుండా ఉంటేనే మంచిది. హైబీపీ ఉన్నవారు ఎక్కువగా కాఫీ తాగుతున్నారా? హై బీపీ ఉన్నవారు ఎక్కువసార్లు కాఫీ తాగితే రక్తపోటు సమస్య పెరిగి దాని కారణంగా శరీరం పైన ప్రతికూల ప్రభావాలు వస్తాయి. ఇక అంతే కాదు మనం తినే ఆహారంలోని కాల్షియాన్ని మన శరీరం గ్రహించకుండా కెఫిన్ అడ్డుకుంటుంది. కాఫీ తాగిన తర్వాత గంటలోనే రక్తంలో కెఫీన్, అధికంగా చేరుతుంది. ఆ తర్వాత ఆరు గంటల పాటు మన రక్తంలోనే కెఫిన్ స్థాయిలు ఉంటాయి. కాఫీతో నిద్రలేమి సమస్య, డయాబెటిస్ రిస్క్ కాఫీ ని అధికంగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య అంతేకాదు డయాబెటిస్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో అధికంగా కెఫిన్ చేరకుండా ఉండాలంటే కాఫీని ఎక్కువ తాగకుండా ఉండాలి. ఎవరైనా కాఫీ తాగాలనుకుంటే రోజుకు రెండు కప్పుల కన్నా ఎక్కువ కాఫీ తాగకుండా ఉండడమే మంచిది.



# స్పోర్ట్స్ న్యూస్

## 'దోశ, ఇడ్లీ' పాటపై బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు..




సాధారణంగా క్రికెట్‌లో కొన్ని జట్ల మధ్య మ్యాచ్ అంటే అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తుంటారు. అలాంటి మ్యాచులకూ మైదానాలు ఫుల్ అవుతుంటాయి. అదే విధంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ అంటే.. స్టేడియం కిక్కిరిసి పోతుంది. ఈ రెండు జట్ల మధ్య క్రీడా వైరమే అందుకు కారణమని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దోశ, ఇడ్లీ అనే పాటపై బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే...ఐపీఎల్ 2026లో భాగంగా ఏప్రిల్ 5న చిన్నస్వామి స్టేడియం వేదికగా బెంగళూరు, చెన్నై జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 43 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ఓడింది. అయితే ఈ మ్యాచ్ ఫలితం పక్కన పెడితే.. సీఎస్కే ఇన్నింగ్స్ ప్రారంభానికి ముందు 'దోశ, ఇడ్లీ, సాంబార్, చట్నీ' అంటూ ఓ డీజే ప్లే చేశారు. ఈ పాటపై చెన్నై జట్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'దోశ, ఇడ్లీ, సాంబార్, చట్నీ' అనే పదాలను వాడుతూ తమిళనాడు గుర్తింపును ఎగతాళి చేశారని బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు చేసింది. స్టేడియంలో తమ ఆటగాళ్లను, తమిళ సంస్కృతిని కించపరిచేలా ప్రవర్తించారంటూ ఫిర్యాదులో పేర్కొంది.చెన్నై సూపర్ కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ..' సాధారణంగా డీజేలు హోమ్ టీమ్‌కు మద్దతుగా ఉంటారు. ఆ విషయాన్ని మేము తప్పుగా భావించడం లేదు. కానీ చిన్నస్వామి స్టేడియంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఇడ్లీ, దోశ అనే పాటను ప్లే చేస్తూ మా ఆటగాళ్లను డీజే కించపరిచాడు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ విషయం పై మేము బీసీసీఐకి లేఖ రాశాం" అని తెలిపాడు.2025 నుంచే 'దోశ, ఇడ్లీ' పాట వివాదం నడుస్తోంది. గత సీజన్‌లో ఆర్సీబీ ప్లేయర్ జితేశ్ శర్మ ఈ పాట పాడటంపై సోషల్ మీడియాలో రచ్చ జరిగింది. అప్పట్లో చెపాక్ స్టేడియంలో జితేశ్ ఔటైనప్పుడు అదే పాటను ప్లే చేసి సీఎస్కే డీజే సభ్యులు బదులిచ్చారు. కానీ వారి మేనేజ్‌మెంట్ జోక్యం చేసుకుని ప్రత్యర్థి ఆటగాళ్లను టార్గెట్‌గా చేసుకుని కించపరచొద్దని ఆదేశాలు ఇచ్చింది. తాజాగా ఈ పాట వివాదం మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఐపీఎల్ లో చాలా కాలం చెన్నై సూపర్ కింగ్స్ తమ ప్రాంతీయ ప్రత్యర్థులపై పై చేయి సాధిస్తూ వచ్చింది. కానీ ఇటీవలి కాలంలో పరిస్థితి తారుమారైంది. 2024 నుంచి ఇటీవలి మ్యాచ్‌తో కలిపి సీఎస్కేపై ఆర్సీబీ వరుసగా నాలుగు మ్యాచ్‌లను గెలిచింది.

## ఆందోళనకరంగా టీమిండియా మాజీ క్రికెటర్ ఆరోగ్యం.. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం!

భారత క్రికెట్‌లో అగ్రశేణి బ్యాటర్‌గా వెలుగొందిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మెదడులో క్లాట్ ఏర్పడటంతో భవిష్యత్తులో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని కాంబ్లీ స్నేహితుడు మార్కస్ కౌటో ధ్రువీకరించారు. ప్రస్తుతం కాంబ్లీ కోలుకుంటున్నప్పటికీ పూర్తిగా ఆరోగ్యవంతుడిగా లేడని వెల్లడించారు. 90వ దశకంలో భారత జట్టులోకి అడుగుపెట్టిన వినోద్ కాంబ్లీపై భారీ అంచనాలు ఉండేవి. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు అతడు బాల్యమిత్రుడు.గతేడాది కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్, కండరాల నొప్పులతో థానేలోని ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నాడు. అప్పట్లో అతడి ఆరోగ్యంపై పెద్ద చర్చ జరిగింది. సునీల్ గావస్కర్, కపిల్ దేవ్ వంటి దిగ్గజ ప్లేయర్లు కాంబ్లీకి ఆర్థిక సాయం కూడా చేశారు. తాజాగా కాంబ్లీ స్నేహితుడు చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. 'కాంబ్లీకి మెదడులో క్లాట్ ఏర్పడింది. అది తొలగించడం సాధ్యం కాలేదు. వైద్యుల చెప్పినదాని ప్రకారం అతడికి భవిష్యత్తులో బ్రెయిన్ స్ట్రోక్ కూడా రావచ్చు. ఆయన జ్ఞాపకశక్తి కూడా సరిగ్గా లేదు. చాలా విషయాలు ఆయన మర్చిపోయాడు. కాంబ్లీ ప్రస్తుతం మద్యం పూర్తిగా మానేశాడు. కానీ అప్పుడప్పుడు సిగరెట్ కోసం ఇతరులను అడుగుతూ ఉంటాడు. ఆయన సమస్య అంతా మెదడులోనే ఉంది' అని కాంబ్లీ స్నేహితుడు వివరించాడు.వినోద్ కాంబ్లీ భారత్ తరఫున 104 వన్డేలు, 17 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. చెడు వ్యసనాల కారణంగా పీక్ స్టేజీలో ఉన్న అతడి కెరీర్.. అనూహ్యంగా దిగజారిపోయింది. మద్యం, ధూమపానం మితిమీరి తీసుకోవడం వల్లే ఆయన అనారోగ్యం పాలయ్యారని పలు నివేదికలు వెల్లడించిన సంగతి తెలిసిందే.



## కోహ్లీ పాదాలకు నమస్కరించిన యువ ప్లేయర్

మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరినొకరు పలకరించుకుంటున్న సమయంలో 20 ఏళ్ల నమన్ తివారీ విరాట్ కోహ్లీ వద్దకు వెళ్లాడు. నమన్ తివారీతో మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా వంగ కోహ్లీ పాదాలకు నమస్కారం చేశాడు. భారత్‌లో పెద్దల పట్ల గౌరవాన్ని, ఆశీస్సులను కోరుతూ చేసే ఈ సంప్రదాయ పద్ధతిని నమన్ తివారీ అనుసరించడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. విరాట్ కోహ్లీ కూడా నమన్ తివారీ చేసిన ఈ పనికి ఒక్కసారిగా షాక్ తిన్నాడు. వెంటనే చిరునవ్వు చిందిస్తూ నమన్‌ను పైకి లేపి అతడిని అభినందించాడు.యువ క్రికెటర్లకు ఐపీఎల్ అనేది కేవలం ఓ టోర్నమెంట్ మాత్రమే కాదు, కోహ్లీ వంటి మేటి ప్లేయర్ల నుంచి నేర్చుకునే ఓ గొప్ప వేదిక. నమన్ తివారీ గతేడాది అండర్-19 ప్రపంచ కప్‌లో భారత్ తరఫున అద్భుతంగా రాణించాడు. గంటకు 145 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగల సత్తా ఉన్న ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌ను లక్నో జట్టు గత వేలంలో రూ. 1 కోటికి దక్కించుకుంది. తన రోల్ మోడల్‌ను కలిసిన ఉత్సాహంలో నమన్ ఇలా తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 'ఇంపాక్ట్ ప్లేయర్'గా బరిలోకి దిగాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్నప్పటికీ.. బ్యాటింగ్‌లో మాత్రం తన విశ్వరూపం చూపించాడు. లక్నో నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోహ్లీ 34 బంతుల్లో 49 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం ఒక పరుగుతో హాఫ్ సెంచరీ మిస్ అయినప్పటికీ.. ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరడంలో కోహ్లీ ఇన్నింగ్స్ ఎంతో దోహదపడింది. గ్యాలరీలో ఉన్న అభిమానులు కూడా కోహ్లీ-నమన్ తివారీ మధ్య జరిగిన ఈ మధుర ఘట్టాన్ని చూసి సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## అంతర్జాతీయ క్రికెట్‌కు సీనియర్ పేసర్ వీడ్కోలు.. కారణమిదే..!



బంగ్లాదేశ్ క్రికెటర్ రూబెల్ హ్పస్సేన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కొన్ని రోజులుగా గాయాలతో సతమవుతున్న రూబెల్ మూడు ఫార్మాట్ల నుంచి వైదొలుతున్నట్టు ప్రకటించాడు. ఐదేళ్ల క్రితం చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడిన ఈ పేసర్ తన రిటైర్మెంట్ వార్తను ఫేస్‌బుక్ వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. వన్డేల్లో అరంగేట్రంలోనే నాలుగు వికెట్లు తీసిన బంగ్లా బౌలర్‌గా చరిత్రకెక్కిన రూబెల్ ఇకపై దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నాడు.పసికూనగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన బంగ్లాదేశ్ సంచలన విజయాలతో నేడు పటిష్టమైన టీమ్‌గా ఎదిగింది. ఈ క్రమంలో రూబెల్ లాంటి పేసర్లు బంగ్లా క్రికెట్‌కు వెన్నుదన్నులా నిలిచారు. 2009లో తొలి వన్డే ఆడిన ఈ పేసర్ నాలుగు వికెట్లతో రికార్డు నెలకొల్పాడు. వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌పై నాలుగు వికెట్లతో వార్తల్లో నిలిచిన రూబెల్ సుదీర్ఘ కెరీర్‌ను ముగించాడు. ఓవైపు గాయాలు వేధిస్తుండడం.. జాతీయ జట్టులో కుర్రాళ్లు పాతుకుపోవడం కారణంగా వీడ్కోలుకు సరైన సమయమని భావించాడీ స్పీడ్‌స్టర్.'నేను పేస్ బౌలర్ రూబెల్ హ్పస్సేన్. బంగ్లాదేశ్ తరఫున 27 టెస్టులు, 104 వన్డేలు, 28 టీ20లు ఆడాను. జాతీయ జట్టుకు ఆడడమంటే చాలా ఇష్టం. కానీ, ఏదో ఒక దశలో అంతర్జాతీయ క్రికెట్‌ను వదిలేయాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే నేను రిటైరవుతున్నా. అయితే.. దేశవాళీ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతాను. ఈ సందర్భంగా నా కుటుంబానికి, స్నేహితులకు, మీడియాకు, అభిమానులకు ధన్యవాదాలు తెలయజేస్తున్నా.వీరంతా నన్ను ఇకపై కూడా మద్దతుగా నిలుస్తారని ఆశిస్తున్నా' అని రూబెల్ తన వీడ్కోలు సందేశంలో పేర్కొన్నాడు. ఫార్మాట్లలో కీలక బౌలర్‌గా రాణించిన రూబెల్ వన్డేల్లో అదుర్స్ అనిపించాడు. 34.31 సగటుతో 129 వికెట్లు కూల్చిన వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన ఐదో బంగ్లా బౌలర్‌గా మరో రికార్డు తన పేరిట రాసుకున్నాడు.

## బంగ్లా క్రికెట్ అభిమానులకు షాక్.. రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ బౌలర్


బంగ్లాదేశ్ పేసర్ రూబెల్ హొస్సేన్ అభిమానులకు బిగ్ షాక్ ఇచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ విషయాన్ని ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. 36 ఏళ్ల రూబెల్ 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆడిన తొలి వన్డేలోనే నాలుగు వికెట్లు తీసిన తొలి బంగ్లాదేశ్ బౌలర్‌గా రూబెల్ చరిత్ర సృష్టించాడు. తన 16 ఏళ్ల కెరీర్‌లో 159 మ్యాచ్‌లు ఆడి 193 వికెట్లు తీశాడు. అలానే 27 టెస్ట్‌ల్లో 36 వికెట్లు, 104 వన్డేల్లో 129 వికెట్లు, 28 టీ20ల్లో 28 వికెట్లు పడగొట్టాడు.బంగ్లాదేశ్ తరఫున రూబెల్ 2021 ఏప్రిల్‌లో తన చివరి మ్యాచ్ (టీ20) ఆడాడు. ఆ తర్వాత ఐదేళ్ల పాటు అవకాశాల కోసం ఎదురుచూసిన సెలక్టర్ల దృష్టిని ఆకర్షించలేకపోయాడు. చివరికి అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు తాజాగా ప్రకటించాడు. ఇకపై దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతూ, యువ ఆటగాళ్లకు మార్గదర్శకుడిగా ఉంటానని రూబెల్ స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ సందేశంలో అభిమానులు, కుటుంబం, మీడియాకు కృతజ్ఞతలు తెలిపాడు.పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరుగాంచిన రూబెల్ రివర్స్ స్వింగింగ్ యార్కర్లు వేయడంలో దిట్ట. 2015 వన్డే ప్రపంచ కప్?లో పటిష్ఠమైన ఇంగ్లండ్‌ను మట్టి కరిపించడంలో రూబెల్ కీలకపాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో అతను వేసిన 4/53 స్పెల్ బంగ్లాదేశ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. వన్డే క్రికెట్‌లో బంగ్లాదేశ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో ఐదో వ్యక్తిగా రూబెల్ నిలిచాడు. 2013లో న్యూజిలాండ్‌పై అతను సాధించిన ఆరు వికెట్లలో ఒక హ్యాట్రిక్ కూడా ఉంది. అంతేకాక రూబెల్, టీమిండియా క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మధ్య అనేక సందర్భాల్లో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి.




## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'లో ప్రత్యేకంగా నిలిచిన ఆర్సీబీ

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్2026లో జరిగిన మ్యాచ్ లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పై 5 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. దీంతో ఈ డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట్లో విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అదరగొడుతూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఎల్ఎస్‌జీ మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేసిన జోష్ హేజిల్‌వుడ్‌ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ (ఖూఝఓ) అవార్డు వరించింది. ఈ క్రమంలో ఓ ఆసక్తికర అంశం బయటపడింది.ఈ సీజన్‌లో ఆర్సీబీ తరఫున నాలుగు మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్న ప్లేయర్లంతా విదేశీ క్రికెటర్లే కావడం గమనార్హం. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జాకబ్ డఫీ (న్యూజిలాండ్), చెన్నై సూపర్ కింగ్స్‌పై టిమ్ డేవిడ్ (ఆస్ట్రేలియా), ముంబై ఇండియన్స్‌పై ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్, లఖ్‌నవూపై జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా)లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నారు. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. 2025 నుంచి బెంగళూరు తరఫున 10 మంది వేరువేరు ఆటగాళ్లు ఈ అవార్డులను అందుకొన్నారు. ఐపీఎల్‌లో మరే జట్టులోనూ ఇలాంటిది చోటుచేసుకోలేదు.ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లో జోష్ హేజిల్‌వుడ్ చక్కడ బౌలింగ్ వేశాడు. నాలుగు ఓవర్ల కోటాలో 20 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది అవార్డు అందుకున్న సందర్భంగా జోష్ మాట్లాడుతూ.. వరుసగా తాము నాలుగు మ్యాచులు గెలిచామని, వారి షెడ్యూల్ కూడా బాగుందని తెలిపాడు. అలానే ముమ్ముందూ ఇదే వ్యూహం కొనసాగిస్తామని అనుకుంటున్నామని జోష్ తెలిపాడు.






# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



: తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు – మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణఙ్ణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్స్ట్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.


# 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!

దక్షిణాది సినీ పరిశ్రమలో 'ఎవర్ గ్రీన్ క్వీన్'గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో 'జోడి' చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం. టాలీవుడ్ ఎందుకు వదులుకుంటోంది? ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 'పొన్నియిన్ సెల్వన్' వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ – చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు – వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యు, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.






# చరణ్ రాడు.. మరి వాడుకునేదెవరు?



ఒకప్పుడు ఇలాంటి డేట్ దొరికితే అదృష్టం అనే అనుకునేవారు. కాకపోతే ఐపీఎల్ మేనియా పెరిగిపోయి.. సమ్మర్లో జనం ఒకప్పట్లా థియేటర్లకు రావడం తగ్గిపోయి.. రిలీజ్ డేట్ కోసం ఎగబడే రోజులు ఇప్పుడు లేవు. అలా అని పూర్తిగా డిమాండ్ లేకుండా ఏమీ లేదు. ఈసారి 'పెద్ది' లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాన్ని ఈ డేట్‌లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ గత కొన్ని వారాలుగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ ఈ సినిమాను వాయిదా వేసేశారు. టాలీవుడ్ ఎందుకు వదులుకుంటోంది? 'పెద్ది' జూన్‌లో రాబోతోంది. మరి ఈ సినిమా ఖాళీ చేసిన డేట్‌ను ఎవరు వాడుకుంటారన్నది ఆసక్తికరం. ఆల్రెడీ మే 1కి తరుణ్ భాస్కర్ సినిమా 'గాయపడ్డ సింహం'ను షెడ్యూల్ చేశారు. ఆ సినిమాకు డేట్ ఇచ్చినపుడే కండిషన్స్ అప్లై అన్నారు. 'పెద్ది' రాకపోతేనే ఆ సినిమా ఆ రోజు రిలీజవుతుందని డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు స్పష్టం చేశాడు. ఇప్పుడు చరణ్ సినిమా రాదని తేలిపోయింది కాబట్టి 'గాయపడ్డ సింహ' ఆ డేటుకే రానున్నట్లే. కానీ ఆ క్రేజీ వీకెండ్లో ఇంకా ఒకట్రెండు చిన్న, మిడ్ రేంజ్ సినిమాలను రిలీజ్ చేసేందుకు ఆస్కారం ఉంది. ఇంతకుముందు మే 1కే 'లెనిన్' సినిమాను షెడ్యూల్ చేశారు. కానీ 'పెద్ది' కోసమని ఆ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఐతే షూటింగ్ పూర్తి కాకే అఖిల్ సినిమాను వాయిదా వేస్తున్నారని.. అంతే తప్ప చరణ్ కోసం త్యాగం ఏమీ లేదని సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగింది. ఇప్పుడు చరణ్ సినిమా వాయిదా పడ్డ నేపథ్యంలో 'లెనిన్'ను ఏం చేస్తారన్నది ఆసక్తికరం. ఆ సినిమా ఏప్రిల్ 30న వచ్చే అవకాశం లేదన్నది స్పష్టం. ఇప్పుడు మెగా ఫ్యాన్స్ కచ్చితంగా 'లెనిన్' నిర్మాత నాగవంశీని టార్గెట్ చేస్తారనడంలో సందేహం లేదు. మరోవైపు 'పెద్ది' వాయిదా అని మొదటిసారి ప్రచారం జరిగినపుడు నిఖిల్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభు' కోసం ఏప్రిల్ 30 డేట్‌ను పరిశీలించారు. కానీ దీని పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్ అంతా పూర్తి చేసి ఆ డేట్‌కు రిలీజ్ చేయడం అంత తేలిక కాదు. మరి ఇప్పటికప్పుడు నిర్ణయం తీసుకుని ఏప్రిల్ 30కి రిలీజ్ చేసే ప్రయత్నం ఏమైనా చేస్తారేమో చూడాలి. మరోవైపు సమంత సినిమా 'మా ఇంటి బంగారం'ను మే 15 నుంచి ప్రి పోన్ చేసే అవకాశాలను కూడా కొట్టిపారేయలేం.

# అందాలతో అలరిస్తున్న ప్రియా ప్రకాష్

ఒక్క కన్నుగీటుతో యావత్ దేశాన్ని తన మాయలో పడేసుకున్న మలయాళ కుట్టి ప్రియా ప్రకాశ్ వారియర్, మరోసారి తన అందచందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తెలుగులో ఆశించిన స్థాయిలో హిట్లు రాకపోయినా, ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం తగ్గలేదు. తాజాగా ట్రెడిషనల్ డ్రెస్ లో అదిరిపోయే ఫోటోషూట్‌తో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. సినిమాల కంటే సోషల్ మీడియాలోనే ఈ భామ హవా ఎక్కువగా నడుస్తోంది. ఆ విశేషాలు మీకోసం.. సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్న కేరళ కుట్టి: ప్రియా ప్రకాశ్ వారియర్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది ఆమె కన్నుగీటే సీన్. 'ఒరు ఆదర్ లవ్' సినిమాతో ఓవర్‌నైట్ సెలబ్రిటీగా మారిపోయిన ఈ అమ్మడు, అప్పటి నుండి ఇప్పటిదాకా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా ఈ కేరళ బ్యూటీ పక్కా ట్రెడిషనల్ లుక్‌లో దర్శనమిచ్చింది. లంగా ఓణి ధరించి తనదైన శైలిలో అందాలను ఆరబోస్తూ దిగిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు "ప్రియా మళ్ళీ మాయ చేస్తోంది" అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.








Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**